క్లుప్తంగా

మాల్యాద్రి రెడ్డిని పరామర్శించిన మంత్రి సురేష్


మాల్యాద్రి రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి సురేష్

పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడు సంగమేశ్వర దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ వెన్నపూస మాల్యాద్రిరెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందడంతో మంత్రి సురేష్ గురువారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మాల్యాద్రి రెడ్డితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, వెన్నపూస మాల్యాద్రిరెడ్డి, వెన్నపూస రమేష్‌రెడ్డి, గుత్తి భాస్కర్, తన్నీరు మాల్యాద్రి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పామూరు: బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం 2024–25 విద్యాసంవత్సరానికి ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లు ఒకటో తరగతికి జరుగున్నాయని వీటికోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓలు డి.వి. సుబ్బారావు, గరికపాటి కరుణకుమారి శుక్రవారం పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం సచివాలయాలు, నెట్ సెంటర్‌లలో ఆన్‌లైన్‌లో ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తిగలవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో తెలిపారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

పామూరు: గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యంవీఎస్ పార్వతి అన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మార్కొండాపురం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులకు వివరించారు. సమయపాలన పాటించి పౌష్టికాహారాన్ని ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. కల్యాణి, సుభాషిణి పాల్గొన్నారు.

వాహనదారులు జాగ్రత్త

మర్రిపూడి: ఈ నెల 24న ఎంతో వైభవోపేతంగా జరిగే శ్రీ పృధులగిరి లక్ష్మీనృసింహస్వామి తిరునాళ్లకు విచ్చేయుచున్న భక్తులు తమ తమ వాహనాల్లో ఘాట్‌రోడ్ పై జాగ్రత్తగా రావాలని దేవాదాయశాఖ ఈఓ ఎం. శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ద్విచక్ర వాహనాలు కండిషన్‌గా ఉండేవిధంగా చూసుకోవాలని అలా ఉంటేనే తిరునాళ్లకు రావాలని సూచించారు. ఘాట్‌రోడ్‌లో అధికవేగంతో రాకూడదని, పరిమితికి మించి వాహనాల్లో భక్తులను ఎక్కించుకోవద్దని కోరారు.

బహిరంగ వేలం

జాళ్లపాలెం (మర్రిపూడి): కొండపి మండలం జాళ్లపాలెం గ్రామంలో వేంచేసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ సన్నిధిలో తలనీలాలు పోగుచేసుకోవడం, కొబ్బరికాయలు అమ్ముకోవడం, కొబ్బరి చిప్పలు పోగుచేసుకోవడం, ఎండుకొబ్బరిచిప్పలు, లడ్డూ ప్రసాదం అమ్ముకునేందుకు ఈ నెల 25 ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. కార్యనిర్వహణాధికారి కొండారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా రూ. 25వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. పాత బకాయిలున్నవారు వేలంపాటలో పాల్గొనడానికి అనర్హులన్నారు. వివరాలకు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి సెల్.. 9949753615 ను సంప్రదించాలన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

మర్రిపూడి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను స్క్వాడ్ ఎం శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 137 మంది విద్యార్థులు రెండు సెంటర్‌లలో మొత్తం 317 మంది విద్యార్థులు 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు బెంచీలు, కుర్చీలు, తాగునీరు, వెలుతురు తదితర వసతులను ఆయన పరిశీలించారు. చీఫ్‌లు దశరథరామిరెడ్డి, శ్యాంసన్, డిపార్ట్‌మెంట్ అధికారులు హనుమంతరావు, కృష్ణ ప్రసాద్ ఉన్నారు.

పొగాకు కనిష్ట ధర రూ. 220


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం నిర్వహించిన వేలంలో పొగాకు కనిష్ట ధర రూ. 220కి పడిపయింది. గొర్లమిట్ట, మట్టిపాడు, శివపురం, మల్లవరప్పాడు గ్రామాలకి చేందిన రైతులు 838 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 740 కొనుగోలు జరిగగా, వివిధ కారణముల కారణంగా 98 తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 231, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 229. 11 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 23 మంది కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కొనసాగుతున్న వలసల పర్వం


కనిగిరి: మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం


వెలిగండ్లలో మాట్లాడుతున్న గుంటక తిరుపతిరెడ్డి


మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

పొన్నలూరు: మండలంలోని ఓరుగంటివారిపాలెంలో పలువురు టీడీపీ కార్యకర్తలు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై నమ్మకంతో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారిలో మందా కొండయ్య, మందా అంకయ్యతో పాటు 20 మంది కుటుంబ సభ్యులున్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు మన్నెం రవణయ్య, వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, కడియాల రవణయ్య, కడియాల వెంకటేశ్వర్లు, కడియాల శేషయ్య, బొర్రా మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. శుక్రవారం సీతారాంపురంలో వైఎస్సార్ పార్టీ నాయకులు కల్చి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మరి కొంత మంది గ్రామ నాయకులతో కార్యకర్తలో కలిసి వైఎస్సార్ సీపీ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాలనారాయణు గెలిపించాలిని కోరారు. రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరిగి సీఎం అయ్యేంత వరకు మన మంత వైఎస్సార్ పార్టీకి మద్దతుగా నిలబడి పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. వైఎస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతా రైతులకు అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన మేలు, బడుగు బలహీన వర్గాలు జరిగిన సంక్షేమ పథాలపై అవగాహన కల్పించారు. కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, గ్రామ కన్వీనర్ చిట్యాల నాగార్జున్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, రమణారెడ్డి, గౌష్‌బాష,ర.వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

వెలిగండ్ల: కలిసి పనిచేసి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం వెలిగండ్ల పంచాయతీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి చేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. పలు విభాగాల నేతలు రామన తిరుపతి రెడ్డి, పొల్లా సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు వై. నాగూర్‌యాదవ్, టి. దేవసహాయం, యెలికె నారాయణ, మండల కోఆప్షన్ సభ్యులు హమీద్, టి. నవకుమార్, మేడం ఆదిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం

కనిగిరి రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని ఎస్. గొల్లపల్లిలో శుక్రవారం మాట్లాడారు. అభ్యర్థులకు మెజార్టీ వచ్చేవిధంగా పనిచేయాలన్నారు. వైస్ ఎంపీపీ గాలిబోయిన ధనంజయ్, పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మోహన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, సిద్దారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, బీరం కృష్ణ, అంజనేయులు, మాల్యాద్రి, రమణయ్య, మనోహర్, మధుబాబు, చక్రి, రాయుడు, వెంకట నర్సయ్య, గృహ సారథులు పాల్గొన్నారు.


సీతారాంపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ పార్టీ నాయకులు

జగనన్నతోనే పేదలకు న్యాయం


ఘన స్వాగతం పలుకుతున్న స్థానికులు


ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరించండి
- ఎన్నికల ప్రచారంలో బుర్రా

కందుకూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి విక్కీరాలపేట రోడ్డు, లుంబినం ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లిన బుర్రా పార్టీ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవరత్న పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని, మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పెద్ద మొత్తంలో పేదలకు సాయం అందించడం చరిత్రలో ఇదే మొదటిసారని చెప్పారు. తనకు, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తే పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. కావున ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్‌డీ నసీర్, సాహుల్, నయిమ్, అన్వర్, అమీర్, సచివాలయ కన్వీనర్ షేక్ షాహుల్ హమీద్, జేసీఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసదీక్షితులు, నాయకులు గణేషం గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న, రవీంద్ర, జిల్లెళ్లమూడి కోటేశ్వరరావు, తల్లపనేని గోపి, రావూరి శ్రీను, తలారి ప్రసన్న కుమారి, షేక్ రహీం, కందగడ్ల వెంకటేశ్వర్లు, హారూన్, రేణమాల మహేష్, జంగిలి యేసోబు, అబ్దుల్ రజాక్, జానీబాషా, గౌస్, మతీనా తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను శుక్రవారం స్థానిక కార్యాలయంలో కలిసిన పలువురు నేతలు తమ మద్దతు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం తామంటూ కలిసి కట్టుగా బుర్రాతో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. వీరిలో ఉలవపాడు–1, ఉలవపాడు–3 ఎంపీటీసీ షేక్ పైజున్నీషా, రాధామాధవి మద్దతు తెలిపారు. అలాగే వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు బుర్రాను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా స్పందించిన బుర్రా జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకే కందుకూరు వచ్చానని, జగన్ ఆదేశాల మేరకు వచ్చే ఎన్నికల్లో నాయకులంతా కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలని, పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి అండగా ఉంటానని స్పష్టం చేశారు.


బుర్రాను కలిసి ఉలవపాడు ఎంపీటీసీలు


బుర్రాకు మద్దతు తెలుపుతున్న పోకూరు నాయకులు

ఇంటికి టీడీపీ రంగు


టీడీపీ రంగులు వేసిన ఇల్లు

- నోటీసు ఇచ్చిన ఎంపీడీఓ

సింగరాయకొండ (మర్రిపూడి): ఓ గృహానికి ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓ పార్టీ రంగు వేయడంతో ఎంపీడీఓ నోటీసులు అందించన ఘటన శుక్రవారం జరిగింది. సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి పంచాయతీ టీపీ నగర్‌కు చెందిన పొన్నం బ్రహ్మయ్య తన ఇంటి వద్ద టీడీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా తన ఇంటికి టీడీపీ రంగు వేశాడు. అనుమతి లేకుండా పార్టీ రంగులు వేయకూడదని, దీనికి అనుమతి తప్పనిసరి అని ఎంపీడీఓ నగేష్‌కుమారి ఫోన్ ద్వారా తెలిపారు. ఇచ్చిన గడువు లోపల కొండపిలోని ఎన్నికల అధికారి నుంచి అనుమతి పత్రం తీసుకుని రావాలని లేదంటే ఇంటికి వేసిన రంగు తొలగించాలన్నారు. పొన్నం బ్రహ్మయ్యకు అందజేయాలని కోరుతూ స్థానికుడైన గంధం కోటేశ్వరరావుకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు నోటీసులు అందించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో 10 కుటుంబాలు చేరిక

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ గవదగట్లవారిపాలేనికి చెందిన 9 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్ సీపీలోకి చేరాయి. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి శేషయ్య, చిమట తాతయ్య, సిరిమల్లె వెంకటేషు, గవదగట్ల సుబ్బారావు,చౌడుబోయిన రమేష్ ఆధ్వర్యంలో గవదగట్ల శింప్రియ, గవదగట్ల మోహన్‌రావు, గవదగట్ల అంకమ్మరావు, చిమట సాయి, గవదగట్ల వెంకట సుబ్బమ్మ, బూసి రమణయ్య, గవదగట్ల శ్రీను, రావూరి అంజమ్మ, గవదగట్ల వేణుతో కలిపి 9 కుటుంబాలు చేరాయి. అలాగే శానంపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన రావినూతల దావీదు కుటుంబం శుక్రవారం మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి శేషయ్య మాట్లాడుతూ గత బుధవారం టీడీపీ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు గ్రామానికి వచ్చి వీరికి బలవంతంగా కండువాలు వేసి పార్టీలో చేరినట్లు ప్రకటించుకున్నారని దీంతో వీరు ఈరోజు స్వచ్ఛందంగా మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చి పార్టీలో చేరారని వివరించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ టీడీపీ వారు ఎన్ని కుయుక్తులు పన్నినా కొండపిలో ఈసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేయటం ఖాయమని తెలిపారు. కొండపి నియోజవర్గం జగనన్నకు బహుమతిగా ఇస్తామని వివరించారు. సామంతుల రవికుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన గవదగట్లవారిపాలెం వారికి కండువాలు కప్పిన మంత్రి సురేష్

ధ్యానంతో మానసికోల్లాసం


ధ్యానం చేస్తున్న విద్యార్థులు

కందుకూరు: ప్రతి నిత్యం ధ్యానం సాధన చేయడం వల్ల ఒత్తిడులు తగ్గి మానసికోల్లాసం కలుగుతుందని ప్రముఖ ధ్యాన మాస్టర్ సాయిరాం పేర్కొన్నారు. శుక్రవారం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం, డిప్లొమా విద్యార్థులతో ధ్యాన అభ్యసన చేయించారు. ధ్యానం వల్ల మైండ్ బలోపేతమవుతుందని, చెడు ఆలోచనలకు దూరంగా ఉంచే శక్తి ధ్యానానికి ఉందని వివరించారు. ధ్యాన అభ్యాసకులు ప్రతి క్షణం నవ్వుతూ ఉంటే జీవితం తలవించి ముందుకు సాగనిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి కచ్చితంగా ధ్యానం చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారంలో ఒక రోజు తాను తరగతులు నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వార్డెన్ రజని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాశీనాయన గుడి శంకుస్థాపన


శంకుస్థాపనలో పాల్గొన్న నాయకులు

పీసీపల్లి: మండల పరిధిలోని పిల్లి వారిపల్లిలో శుక్రవారం కాశీనాయన గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిచే కొబ్బరికాయ కొట్టి పూజలు చేయించారు. అనంతరం వారిరువురినీ ఆలయ సంప్రదాయాలతో సత్కరించారు.శంకుకుస్థాపన సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రైతు అధ్యక్షుడు సిద్దారెడ్డి, యూత్ నాయకులు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం


ఆరోగ్య సురక్ష పేదలకు వరం వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు


తూర్పు కట్టకిందపల్లెలో మెడిసిన్ తీసుకుంటున్న పేషెంట్లు

హనుమంతునిపాడు: ఆరోగ్య సురక్ష పేదలకు వరం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత, డాక్టర్ డి.సందీప్ అన్నారు. శుక్రవారం ఆరోగ్య సురక్ష రెండో విడత మండలంలో పెద్దగొల్లపల్లి సచివాలయ పరిధి హెల్త్ సెంటర్ వద్ద నిర్వహించారు. ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఎంపీడీఓ కె.లలిత, సీహెచ్ఓ, కేవి చెన్నయ్య, గ్రామ సర్పంచ్ అరుణ తదితరులున్నారు.

పామూరు: ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని తూర్పు కట్టకిందపల్లె సచివాలయంలో శుక్రవారం ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ గద్దే హేమసుద, డాక్టర్ భరత్‌కుమార్, పీఎస్ వినోద్, హెచ్ఈఓ పెరుగు శ్రీధర్, ఎంఎల్‌హెచ్‌పి డి.జాస్మిన్, నవరత్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ సంఘ అధ్యక్షునిగా షేక్ మౌలాలి

హనుమంతునిపాడు: మండల మైనార్టీ సంఘ అధ్యక్షునిగా షేక్ మౌలాలిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించినట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటల్లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల మైనార్టీ సంఘ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు కనిగిరి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాలనారాయణ యాదవ్, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.


మండల మైనార్టీ సంఘ అధ్యక్షుడు

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి


పామూరులో కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీస్ బలగాలు

పామూరు: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కనిగిరి డీఎస్పీ రత్నాకర రామరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పామూరులోని ప్రధాన వీధుల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది సూమారు 100 మంది కవాతు నిర్వహించారు. సీఐ యం.రామానాయక్, కనిగిరి సీఐ దాసరి వెంకటేశ్వరరావు, ఎస్సైలు పామూరు యం.సైదుబాబు, సీఎస్‌పురం బి.ప్రేమ్‌కుమార్, వెలిగండ్ల మణిపాటి శివ, సిబ్బంది పాల్గొన్నారు.

పీసీపల్లి: ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని డీఎస్పీ రామరాజు కోరారు. శుక్రవారం మండలంలోని పోలీసు కవాతు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఘర్షణలకు తావివ్వద్దని, ఎన్నికల సమయంలో కేసు నమోదైతే వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయని హెచ్చరించారు. ఒక్కసారి ఎఫ్ఐఆర్ నమోదైతే ఇక ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవ్వలేరన్నారు. కనిగిరి సీఐ వెంకటేశ్వరరావు, పీసీపల్లి ఎస్సై రమేష్ బాబు, హెచ్.ఎంపాడు ఎస్సై శివనాగరాజు, 62 మంది సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.


కవాతులో పాల్గొన్న పోలీస్ అధికారులు